గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ డాక్టర్ న్యాయమూర్తి శ్రీ.బి.శివ శంకర రావు

ఎఫ్.సి.ఏ.ఏం.పి.నెం.203/2015 మరియు

ఎఫ్.సి.ఏ. నెం.105/2015.

**ఉత్తర్వు:** (న్యాయమూర్తి, ఆర్. సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

కుటుంబ న్యాయస్థానము-కం-VI అదనపు జిల్లా న్యాయమూర్తి, కడప, తేది.08-07-2014న, ఎఫ్.సి.ఓ.పి.నెం.8/2013లో ఇచ్చిన తీర్పు మరియు డిక్రీ వలన వ్యధితుడైన దరఖాస్తుదారు-భర్తచే కుటుంబ న్యాయస్థానముల చట్టం, 1984, సెక్షన్ 19 క్రింద ప్రస్తుత ఫ్యామిలి కోర్టు అప్పీలు దాఖలు చేయబడినది.

పైన పేర్కొన్న తీర్పు ద్వారా దరఖాస్తుదారు- భర్త, 1955 హిందూ వివాహ చట్టం సెక్షన్ 13(1) (iఏ) (iబి) క్రింద కుటుంబ న్యాయస్థానం పైన చెప్పబడిన ఎఫ్.సి.ఓ.పి.ని కొట్టివేసినది.

వారి మధ్య వివాద పరిష్కారం జరిగినట్లు మరియు తేదీ.23-04-2015. రాజీ పత్రమును కుదుర్చుకున్న ఆధారముపై కక్షిదారుల మధ్య వివాహమును రద్దు, చేయుట ద్వారా అప్పీలు పెండింగులో ఉండగా, సి.పి.సి. ఆర్డర్ XXIII రూల్ 3 క్రింద, అప్పీలును అనుకూలంగా పరిష్కరించవలెనని ఎఫ్ సి. ఏ.ఎం.పి .నెం .203 /2013 ను దాఖలు చేసెను. ఎఫ్.సి.ఏ.ఏం.పి.నెం.203/2015ను బలపర్చుటకు దాఖలు చేసిన ప్రమాణ ప్రతములో పెద్దల మరియు శ్రేయోభిలాషులు ప్రమేయంతోను, కక్షిదారులు వివాదం

పరిష్కరించుకున్నట్లు మరియు రాజీ కుదుర్చుకున్నట్లు చెప్పబడినది.

వివాదం విచారణకు తీసుకున్నప్పుడు, ఇరుపార్టీలు హాజరైనారు, మరియు వారి న్యాయవాదులు పార్టీలను గుర్తించినారు. వారు శాంతియుతంగా వివాదం పరిష్కరించుకున్నట్లు, మరియు, రాజీ పత్రము షరతులపై, విడాకుల డిక్రీ ఇచ్చుట ద్వారా, వివాహం రద్దును కోర నిర్ణయించు కున్నట్లు పార్టీలు పేర్కొన్నారు.

మేము, ఎఫ్.సి.ఏ.ఏం.పి.నెం.203/2015తో జోడించబడిన, తేది.23-04-2015. రాజీ పత్రమును పరిశీలించినాము, అందులో,ప్రతివాదికి శాశ్వత భరణం క్రింద, దరఖాస్తుదారు-భర్త రూ.3,00,000/-(మూడు లక్షల రూపాయలు మాత్రమే) లక్షలు ఇచ్చుటకు అంగీకరించినట్లు, మరియు ఇంకా, వారి కుమార్తె బేబీ సింధు ప్రియ పేరు మీద రూ.3,00,000/- లక్షలు రూపాయలు డిపాజిట్లు చేయుటకు అంగీకరించినట్లు; ఇంకనూ కుమార్తె బేబీ సింధు ప్రియ పేరు మీద, రూ.51,554/-లు విలువ గల నగలను దరఖాస్తుదారు-భర్త కొన్నట్లుగా పేర్కొనబడినది.

ఎఫ్.సి.ఏ.ఏం.పి.నెం.203/2015ని బలపర్చుటకు దాఖలు చేసిన ప్రమాణ పత్రంలో తెల్పిన కారణముల రీత్యా, కోరినట్లు పేర్కొన్న దరఖాస్తు అనుకూలంగా పరిష్కరించబడినది. ఫలితంగా, వివాహం రద్దు చేయుట ద్వారా మరియు రాజీ పత్రములోని షరతులపై విడాకుల డిక్రీని ఇచ్చుట ద్వారా, ఎఫ్.సి.ఏ.నెం.105/2015 అనుకూలంగా పరిష్కరించబడినది. రాజీ పత్రము డిక్రీలో భాగమై ఉండవలెను.

ఫలితంగా, అప్పీలులో దాఖలు కాబడిన ఏమైనా పిటిషనులు మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి,

న్యాయమూర్తి డా.బి.శివ శంకర రావు

తేదీ: ఏప్రిల్ 23,  2015.